క్లుప్తంగా

నేడు మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

పులిచెర్ల(కల్లూరు): మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం మండల పర్యటనకు విచ్చేస్తున్నట్లు ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. స్వయం సహాయక మహిళా సంఘ సభ్యులకు ఆసరా చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాట్లను నేతలు పర్యవేక్షిస్తున్నారు. నాథమునిరెడ్డి, నాగరాజ ప్రసాద్, గోవింద రెడ్డి, రవీంద్రారెడ్డి, సంతోష్, ఏపీఎం చంద్ర మోహన్, ఏపీఓ సౌకత్అలి పాల్గొన్నారు.

సదుం: మండల కేంద్రంలో మంత్రి పెద్దిరెడ్డి గురువారం పర్యటించనున్నట్లు ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎర్రాతివారిపల్లె మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న ఆస్పత్రి ఆవరణలో ఆసరా మూడో విడత చెక్కును ఆయన పంపిణీ చేస్తారని చెప్పారు.

రథంపై విహరించిన ఆది దంపతులు



రథంపై ఊరేగుతున్న పార్వతీపరమేశ్వర్లు

రామకుప్పం: స్థానిక అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం పార్వతీపరమేశ్వర్లు రథంపై విహరించారు. మంగళవారం గిరిజా కల్యాణం అనంతరం ఆదిదంపతులు భక్తుల దర్శనార్థం మాడవీధుల్లో రథంపై ఊరేగారు. ఉత్సవ విగ్రహాలను వేదమంత్రోచ్చరణ నడుమ వేదపండితులు రథంపై అధిష్టింపజేశారు. ఆగమికులు రథానికి సారథ్యం వహించారు. అన్నపూర్ణాంబ సమేతుడై ముక్కంటి మాడవీధుల్లో భక్తులను అనుగ్రహించారు. అనంతరం స్వామి అమ్మవారు ఆలయానికి వేంచేపు చేసారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ కృష్ణయ్య బందోబస్తు నిర్వహించారు.

రైతు భరోసాకు నమోదు చేసుకోండి

సోమల: రైతు భరోసా పథకానికి 2023–24కి అర్హులైన కొత్త రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఏఓ సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. పట్టాదారు పాసుపుస్తకం, 1బీ జిరాక్స్, ఆధార్‌కార్డు, రైతు ఫొటో, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాపీలను తీసుకుని సమీపంలోని రైతు భరోసా కేంద్రం, లేదా గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని సూచించారు. గత సంవత్సరం లబ్ధి పొందిన రైతులకు కొత్తగా రిజిస్ట్రేషన్ అవసరం లేదన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్‌పై అవగాహన నేడు

సోమల: మండలంలోని 13 సచివాలయాలు, 15 పంచాయతీలలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప

బైరెడ్డిపల్లె: జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగా చేపట్టేందుకు అధికారులు కృషిచేయాలని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండల స్థాయి అధికారులతో పాటు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామ. అనంతరం ఆయా శాఖలకు సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్.కేశవులు, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు

పెద్దపంజాణి: రాయలపేటలో కొలువుదీరిన కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. మంగళవారం రాత్రి ఆర్య వైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. హైదరాబాద్ వాస్తవ్యులు మల్లిశెట్టి విశ్వనాథం, హిమబిందు దంపతులు భక్తులకు రామకోటి పుస్తకాలను వితరణ చేశారు.

దరఖాస్తు చేసుకోండి

పుంగనూరు: నూతన సంవత్సరంలో రైతు భరోసాకు అర్హులైన వారు వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఏడీ శివకుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2023–2024 సంవత్సరానికి దరఖాస్తు చేసుకునే రైతు భరోసా కేంద్రంలోగానీ, ఆన్‌లైన్ పోర్టల్ లోగానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్దపీట

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- రూ.7 కోట్ల ఆసరా మెగా చెక్కు పంపిణీ
- ఏనుగుల దాడుల్లో పంట నష్టపోయిన రైతన్నలకు రూ.6.54 లక్షల చెక్కుల పంపిణీ



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మంత్రి



బాధిత రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, చిత్రంలో ఎంపీ రెడ్డెప్ప, జేసీ వెంకటేశ్వర్

సోమల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి చేయూత నిస్తున్నారని రాష్ట్ర అటవీ, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఎంపీపీ ఈశ్వరయ్య అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. మూడవ విడత వైఎస్సార్ ఆసరా ద్వారా మండలంలోని 908 స్వయం సహాయక సంఘాలకు చెందిన 7,706 మంది మహిళలకు రూ.7 కోట్ల లబ్ధికి సంబంధించిన మెగా చెక్కును జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, చిత్తూరు ఎంపీ రెడ్డెప్పతో కలిసి పంపిణీ చేశారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ పేదరికమే ప్రామాణికంగా కుల, మత, పార్టీల కతీతంగా ఎన్నికల మెనిఫెస్టోలో తెలిపిన పథకాలను 98.44 శాతం అమలు చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మంది మహిళలకు ఇంటి పట్టాలు మంజూరు చేశామని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. రూ.2,400 కోట్లతో పుంగనూరు, మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాల్లో ఇంటింటికీ కొళాయి ద్వారా నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏనుగుల దాడుల్లో పంటలు నష్టపోయిన సోమల, సదుం మండలాలకు చెందిన 80 మంది రైతన్నలకు రూ.6.54 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, పరిశీలకులు జింకా చలపతి, జెడ్పీటీసీ కుసుమ, ఏఎంసీ చైర్మన్ అరుణమ్మ, పార్టీ మండల కన్వీనర్ గంగాధరం, వైస్ ఎంపీపీలు ప్రభాకర, సయ్యద్‌బాషా, నేతలు శీలం భాస్కర్, సాంబశివయ్య, అమాస మోహన్, నాగేశ్వరరావు, నాగభూషణంరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ తులసి, ఎఫ్ఆర్వో బాలక్రిష్టారెడ్డి, తహసీల్దార్ శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ నాగరాజ పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, జేసీ వెంకటేశ్వర్లు

- ఆవిష్కరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు: జగనన్నే మాభవిష్యత్తు...మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లను మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, జేసీ డాక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి బుధవారం మున్సిపాలిటీ, మండలంలో ఆవిష్కరించారు. మంత్రి ముందుగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి, వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ పశువులకు పూజలు చేసి పచ్చిగడ్డిని పశువులకు పెట్టారు. నవరత్నాల పోస్టర్లను తిలకించారు. అలాగే మండలంలోని మహిళలకు ఆసరా చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పోస్టర్లను విడుదల చేశారు. ప్రత్యేక ప్రతిభావంతులకు బ్యాటరీ ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి మహిళలను అభినందించారు. మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో మంత్రి పెద్దిరెడ్డిని, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిని గజమాలతో సన్మానించారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా



నాగిరెడ్డిపల్లెలో ఉత్సాహంగా దూడలను వదులుతున్న యువత

బైరెడ్డిపల్లె: నాగిరెడ్డిపల్లెలో బుధవారం నిర్వహించిన దూడల పండుగ ఉల్లాసంగా...ఉత్సాహంగా ముగిసింది. గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన దూడల పండుగలో మండల పరిధి నుంచే కాక వివిధ ప్రాంతాల నుంచి దూడలు పరుగు పందెంలో వదిలిపెట్టారు. యువత కేరింతల మధ్య దూడలు పరుగుపందెంలో పాల్గొన్నాయి. నువ్వా.. నేనా అంటూ దూడలు పరుగులు తీస్తుంటే యువత ఉల్లాసంగా..ఉత్సాహంగా వాటిని నిలువరించేందుకు ఎగబడ్డారు.

జగనన్నే మా భవిష్యత్తు విజయవంతం చేయండి



జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం: నియోజకవర్గంలో శుక్రవారం నుంచి ప్రారంభంకానున్న జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంగణంలో సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలను కుప్పంలో శ్రీకారం చుడుతున్నట్లు ఆయన తెలిపారు. స్థానికంగా ఉన్న వైఎస్సార్ సీపీ నేతలు ప్రతిలబ్ధిదారుడి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అమలును, లబ్ధిని వివరించాలని ఆయన తెలిపారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ఎంపీటీసీ, సర్పంచ్‌లు ఏకమై కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్, ఎంపీపీ అశ్విని, జెడ్పీటీసీలు శరవణ. శ్రీనివాసులు, కృష్ణమూర్తి, మండల కన్వీనర్లు మురుగేష్, బాబురెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.



- **పింఛన్ అందజేత**

చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలం బొమ్మయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలోని క్రాస్‌రోడ్డు కాలనీలో అంగ వైకల్యంతో బాధపడుతున్న గీతికకు వలంటీర్ సరిత పింఛన్ అందజేశారు. –రొంపిచెర్ల

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

పలమనేరు: అణుగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగజ్జీవన్‌రామ్ అని ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి పేర్కొన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో బాబూ జగజ్జీవన్‌రామ్ 116వ జయంతిని బుధవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీఐటీయూ నాయకులు గిరిధర్‌గుప్త, కేవీపీఎస్ నాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

సదుం: స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, రామచంద్రయ్య, శ్రీరాములు, మునిరాజా పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర సమాచార హక్కు కో ఆర్డినేటర్ డాక్టర్ జి.వి.ఎస్. బాబు, ఆసర సంస్థ అధ్యక్షుడు ధనంజయ, డాక్టర్ రఘునాథ్, వెంకటేష్, సూరేషా, మీనాక్షి, జ్ఞానమూర్తి, కంటముని, మునీంద్ర, ఓబులేసు, చిన్న రెడ్డెప్ప, ఆవుల చంద్రయ్య పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: బుధవారం దళిత నాయకులు శ్రీనివాసులు, నరసింహులు, రాజు, అశోక్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతలు నాగేనాయక్, నాగభూషణం, గంగిరెడ్డి, వెంకట్రమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: మండల పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయింతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, ఎంపీడీఓ రాజేంద్రబాలాజి, సర్పంచులు రాజప్ప, వెంకటేష్ పాల్గొన్నారు.

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్. రెడ్డెప్ప, నేతలు జాఫర్, రెడ్డి బాషా, రెడ్డెప్ప, రామచంద్ర, ఉదయ్ పాల్గొన్నారు.

రామకుప్పంలో..

రామకుప్పం: స్థానిక ఎస్సీ హాస్టల్‌లో ఎమ్మార్పీఎస్ నేతల ఆధ్వర్యంలో నిర్వహించారు. కేకును కట్‌చేసి పిల్లలకు పంచిపెట్టారు. ఎమ్మార్పీఎస్ నేతలు వెంకటేశు మాదిగ, రాఘవేంద్ర మాదిగ, రామకృష్ణ మాదిగ, నాగరాజు మాదిగ పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లెలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



పలమనేరులో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళి



సదుంలో..



రొంపిచెర్లలో ..



పెద్దపంజాణిలో..



రామకుప్పంలో..

ఆర్థిక స్వావలంబనే లక్ష్యం



మహిళలకు ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటే గౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

- జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ
- ఆసరా చెక్కుల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రెడ్డెప్ప

గంగవరం: పేదింటి అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, ఈ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. గంగవరం మండలంలోని డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు 3వ విడత వైఎస్సార్ జగనన్న ఆసరా కింద రూ.10.35 కోట్ల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పార్టీ నాయకులు, డ్వాక్రా సంఘాల మహిళలు ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌లకు ఘనస్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. అంతకుముందే ఎంపీ రెడ్డెప్ప కార్యక్రమం ప్రారంభానికి ముందే హాజరై ఐదు నిమిషాలు ప్రసంగించి బయలుదేరి వెళ్లారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసిన తరువాత వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీ రెడ్డెప్ప ప్రారంభానికి ముందే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ పూర్తిస్థాయిలో కనుమరుగవడం ఖాయమన్నారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ పేదింటి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్నట్టు తెలిపారు. చంద్రబాబు, కొడుకు లోకేష్ ఇద్దరూ అబద్ధాలు చెప్పి పబ్బం గడుపుకోవడమే తప్ప ప్రజలకు మంచి చేద్దాం అన్న ఆలోచనే లేదన్నారు. మహిళల ఆశీర్వాద బలం ఎప్పటికీ జగనన్నకు ఉండాలని వచ్చే ఎన్నికల్లో 175/175 కచ్చితంగా గెలవడం ఖాయమన్నారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదింటి అక్కచెల్లెమ్మలకు మంచి చేయాలన్న సంకల్పంతో ఆసరా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రూ.10.35 కోట్ల ఆసరా చెక్కును అందజేశారు. అలాగే గ్రూపుల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉన్నతి రుణాల కింద 150 సంఘాలకు రూ. 1.78 కోట్ల చెక్కును సైతం అందజేశారు. పలమనేరు అటవీ శాఖ రేంజ్ పరిధిలో ఏనుగుల దాడిలో పలు రకాల పంటలు నష్టపోయిన రైతులు 116 మందికి రూ.7.30లక్షల పరిహారాన్ని అందజేశారు. అదే విధంగా గతేడాది ఏనుగు దాడిలో గాయపడ్డ టి.వడ్డూరుకు చెందిన వెంకటరమణకు రూ.2.40 లక్షల చెక్కును అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యురాలు పార్వతి, మండల పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, వైస్ ఎంపీపీలు ఉమాదేవి, ఆదాంభాష, సర్పంచ్ చంద్రమ్మ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, చలపతిరెడ్డి, సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, ఎంపీడీఓ శివప్రసాద్, తహసీల్దార్ అమర్నాథ్, ఏరియా కోఆర్డినేటర్ హరినాథ్, ఏపీఎం నాగవేణి పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలు గర్వించేలా పథకాలు



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
- మహిళలకు రూ.12.51 కోట్ల మెగా చెక్కుల పంపిణీ

చౌడేపల్లె: పేదరికమే కొలమానంగా తీసుకుని ప్రపంచ దేశాలు గర్వించదగిన విధంగా పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం చౌడేపల్లె ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు మూడవ దశ ఆసరా 808 సంఘాల సభ్యులకు రూ.6.35 కోట్లు, ఉన్నతి, స్త్రీ నిధి ద్వారా రూ.6.16 కోట్లను మంజూరు చేసిన మెగా చెక్కును మంత్రి పంపిణీ చేశారు. అంతకుమునుపు వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి చౌడేపల్లె మండలానికి ఊహించని రీతిలో అద్భుతంగా ఆదర్శంగా తీర్చిదిద్దడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకరించారన్నారు.

పుదిపట్ల హారికకు రూ.7 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్

పుదిపట్లకు చెందిన కె. హారికకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.7 లక్షలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో మంజూరైంది. చెక్కును బుధవారం మంత్రి పెద్దిరెడ్డి, చిత్తూరు ఎంపీ ఎన్. రెడ్డెప్ప చేతుల మీదుగా అందజేశారు. పార్టీ నియోజకవర్గపు పరిశీలకులు జింకా వెంకటచలపతి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఏ పీడీ తులసి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ మునితుకారం, మాజీ ఎంపీపీ అంజిబాబు, సచివాలయ మండల కన్వీనర్ రుక్మిణమ్మ, వైస్ ఎంపీపీలు సుధాకర్‌రెడ్డి, నరసింహులు యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, బోయకొండ మాజీ చైర్మన్ శంకర్ నారాయణ, సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నేతలు ప్రదీప్‌రాజు, మిద్దింటి కిషోర్ బాబు, కల్యాణ్‌భరత్, వరుణ్, సాధిక్‌బాషా, అల్తాఫ్ పాల్గొన్నారు.

మహిళలు బాగుంటే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

పుంగనూరు: మహిళలు సంతోషంగా ఉంటే ఆ ఇల్లు, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే నినాదంతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మహిళాభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తున్నారని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి తెలిపారు. బుధవారం పుంగనూరులో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జేసీ డాక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు సంక్షేమ పథకాలను స్వాహా చేశారన్నారు. చంద్రబాబునాయుడు తమ్ముడిని ఆచూకీ లేకుండా దాచిపెట్టారని ఆరోపించారు. మాట్లాడడం చేతకాని లోకేష్ ప్రతిరోజూ ముఖ్యమంత్రిని విమర్శిస్తూ పాదయాత్ర చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని ప్రజల కష్టాలను గుర్తించేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసి స్వయంగా చూసి సమస్యలను గుర్తించారని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగరాజారెడ్డి, నేతలు చంద్రారెడ్డి యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

పేదలందరికీ పథకాలు అందాలి



మండల మీట్‌లో ప్రసంగిస్తున్న ఎంపీపీ

గుడుపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకాలు పేదలందరికీ అందేలా అధికారులు, మండల సభ్యులు కృషిచేయాలని ఎంపీపీ వరలక్ష్మి కోరారు. బుధవారం స్థానిక శ్రీశక్తి భవనంలో మండల సర్వసభ్య సమవేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్ల వ్యవస్థ ద్వారా పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మండలంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సర్పంచ్‌లు ఎస్ఐ రామాంజనేయులకు తెలియజేశారు. మండలంలోని 18 గ్రామ పంచాయతీలలోని శ్మశానాలకు సర్వేలు చేసి భూములను కేటాయించాలన్నారు. వైస్ ఎంపీపీలు శ్రీనివాసులు, యువలక్ష్మి, ఎంపీడీఓ శంకర్, ఎంఈఓ శ్రీదేవి ఎస్ఐ రామాంజనేయులు పాల్గొన్నారు.